**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.10-11-2017.**

## <u>తాళాలు వేసి ఉన్న ఇళ్ళలో చోరీలకు పాల్పడే ఇద్దరు పాత నేరస్థులు అరెస్ట్</u>

***110 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి మరియు 2.20 లక్షల నగదు స్వాధీనం***

రాత్రి సమయాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్ళను ఎంచుకుని ఇళ్ళతాళాలు పగులగొట్టి నేరాలకు పాల్పడే ఇద్దరు పాత నేరస్థులను ది.10.11.17న సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 110 గ్రాముల బంగారు ఆభరణాలు, 300 గ్రాముల వెండి వస్తువులు మరియు రూ.2.20 లక్షల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ ముత్యాలంపాడుకు చెందిన నున్న అశోక్ (22) మరియు విజయవాడ శ్రీనగర్‌కు చెందిన గుల్లపల్లి ఉపేంద్రలు ఇద్దరు పాత నేరస్థులు. గతంలో వీరిపై పలు దొంగతనాలకు సంబంధించి వివిధ పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదై ఉన్నాయి. ఈ క్రమంలో ఇద్దరు నిందితులు కలసి ది.5.9.17 మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి చుట్టుగుంట ఏ.ఎస్.ఆర్. బ్రిడ్జి సమీపంలో తాళం వేసి ఉన్న ఒక ఇంట్లో, ది.26.9.17న మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి రామచంద్ర నగర్‌లో తాళాలు వేసి ఉన్న ఒక ఇంట్లో మరియు అదే రోజు పటమట పోలీస్‌స్టేషన్ పరిధి రామవరప్పాడు రామాలయం వీధిలో తాళం వేసి ఉన్న ఒక ఇంట్లోకి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడ్డారు.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై దృష్టి సారించి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు నిందితుల గురించి అందుకున్న పక్కా సమాచారం ఆధారంగా ది.10.11.17న అనుమానాస్పదంగా తచ్చాడుతున్న నున్న అశోక్ మరియు ఉపేంద్రలను అరెస్ట్ చేసి,వారి వద్ద నుండి షుమారు రూ.3 లక్షల 25 వేలు విలువ చేసే 110 గ్రాముల బంగారు ఆభరణాలు, 300 గ్రాముల వెండి వస్తువులు మరియు రూ.2.20 లక్షల నగదు మొత్తం రూ.6 లక్షల విలువ చేసే చోరీ సొత్తును స్వాధీనం